మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :191 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 09-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర?త్వం.. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తిని అందరికీ వివరించాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (కే చంద్రశేఖర్ రావు) బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.. ప్రజాసమస్యలు, పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందంటూ కేసీఆర్ విమర్శలు గుప్పించారు.. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో %దీ=ా ్రూ% సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ అయ్యారు. సోమవారం (డిసెంబర్ 09) నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలపై ప్రధానంగా చర్చించడంతోపాటు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. నిర్బంధ పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని.. అంశాలవారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ కేసీఆర్ సూచించారు. రైతుబంధు ఉద్దేశం, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలన్నారు. ఫిబ్రవరిలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తామని.. కాంగ్రెస్ సర్కార్ వైఖరి ఎండగడతామని కేసీఆర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి తర్వాత బీఆర్ఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తామని.. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, థర్మల్ పవర్‌ప్లాంట్లపై న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన నివేదిక, ఫోన్‌ట్యాపింగ్ లాంటి అంశాలను చర్చకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఏడాది పాలనలో ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమైందంటూ బీఆర్ఎస్ నేతలు పదే పదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో సభలో ప్రభుత్వాన్ని ఏ రకంగా ఇరుకున పెట్టాలనే విషయంలో బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

## మహిళలకు తులం బంగారం.

నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తయిపోయింది. కాగా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను.. ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. అయితే.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా.. మహిళలకు పెద్దపీట వేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ముందుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. అయితే.. ఆ తర్వాత రైతులకు ఇచ్చిన మాటలను నెరవేర్చే పనిలో బిజీ అయిపోయింది. ఈ క్రమంలో.. మహిళలు ఇచ్చిన తులం బంగారం, ఒక్కొక్కరికి రూ.2500, చదువుకునే యువతులకు స్కూటీలు లాంటి చాలా హామీలు ఇప్పటికీ అమల్లోకి రాకపోవటం.. పలు విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా.. కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు తులం బంగారం విషయంలో.. ప్రజలు కాస్త అసహనంగా ఉన్నారు. తులం బంగారం ఎప్పుడెప్పుడు ఇస్తారా అని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే.. ఇదే విషయంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు. ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా.. ఓ ప్రముఖ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోందన్నారు. కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం లాంటి హామీల అమలు కాస్త సమయం పడుతుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మంత్రి వ్యాఖ్యలతో.. తులం బంగారం ఇప్పట్లో ఇచ్చేది లేదని.. తెలంగాణ ప్రజలు ఇంకాస్త సమయం వేచి చూడాల్సిందేనని అర్థమవుతోంది. ఇదిలా ఉంటే.. తాను సైలెంట్ కిల్లర్‌ను కాదు.. చురుకైన కాంగ్రెస్ కార్యకర్తనంటూ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే.. నిరుద్యోగ యువత బాధను అర్థం చేసుకుని.. ఏకంగా 55 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు



మంత్రి శ్రీధర్ బాబు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేస్తున్నామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు.. రైతులందరికీ రెండు లక్షల మేర రుణమాఫీ చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేశామన్నారు. ఈ పథకంతో రోజూ లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారంటీని అమలు చేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న హామీల అమలుకు కూడా కసరత్తు జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే.. రేషన్ కార్డు లబ్ధిదారులకు జనవరిలో సంక్రాంతి పండుగ నుంచి సన్నం బియ్యం ఇచ్చే ఆలోచనలో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఖరారయ్యాయి. డిసెంబర్ 9వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10.30 గంటలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10:30గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారు. సభలో ఏడు చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వంప్రవేశ పెట్టనుంది. ఈనెల 9వ తేదీ నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి గవర్నర్ నుంచి ఆమోదం లభించింది. దాంతో శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఉత్తర్వులను జారీ చేశారు. అసెంబ్లీతో పాటే శాసన మండలి సమావేశాలు కూడా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 9న ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో రెండు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. గతంలో ఇద్దరు వరకు సంతానం ఉన్న వారికి మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండేది. అయితే ప్రభుత్వం దీనిని సవరించి ముగ్గురి సంతానం ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పించబోతోంది.

## కాంగ్రెస్‌కు కేటీఆర్ సవాల్



నమస్తే హైదరాబాద్ : మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ ఎన్నో సవాళ్లు ఎదుర్కొందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుని నిలబడ్డామన్నారు. అధికారం పోయింది కానీ ప్రజల్లో అభిమానం పోలేదన్నారు. ఓటమి మాకు మంచే చేసిందని, ఎవరు మావారో మాకు తెలిసిందని పేర్కొన్నారు. కేసీఆర్ పేరు తీసుకోకుండా రేవంత్‌కు పూటగడవదని విమర్శించారు. కేసీఆర్ తమకు దిశానిర్దేశం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని.. కేసీఆర్ మౌనంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ మొదటి రోజు నుంచే దాడి మొదలుపెట్టిందని మండిపడ్డారు. పోలీసులు రేవంత్ ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీలని చెప్పి అర గ్యారంటీ అమలు చేశారని సెటైర్ వేశారు. ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది పాలనంతా ..కేసీఆర్‌పై తిట్లు..దేవుళ్లపై ఒట్లు..హామీలకు తూట్లు అని దుయ్యబట్టారు. మేం అప్పు తెచ్చి గొప్ప ప్రాజెక్టులు కట్టామని, కాంగ్రెస్ రూ.లక్ష కోట్ల అప్పు తెచ్చి ఏం చేసిందని ప్రశ్నించారు. సచివాలయంలో కాంగ్రెస్ మాత విగ్రహం పెడుతున్నారని, తెలంగాణ తల్లిని మార్చడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయమన్నారు. ఇప్పుడు తెలంగాణ తల్లిని మార్చారు..భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రాన్నే మాయం చేస్తారని విమర్శించారు. ప్రజల్లో వ్యతిరేకత లేదని కాంగ్రెస్ నేతలు చెప్పగలరా కేటీఆర్ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్‌లో చేరిన తమ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ సవాల్ విసిరారు.

## ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన.

నమస్తే హైదరాబాద్ : ఈరోజు కూడా దేశ రాజధాని ఢిల్లీ వైపు రైతుల పాదయాత్ర ప్రారంభమైంది. 101 మంది రైతుల బృందం శంభు సరిహద్దు నుంచి బయలుదేరినప్పుడు, వారు భద్రతా దళాలను ఎదుర్కొన్నారు. ఆ క్రమంలో రైతులు, భద్రతా దళాల మధ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది. రైతుల గుర్తింపు కార్డులు చూపించాలని హర్యానా పోలీసులు కోరారు. 101 మంది రైతులు ఢిల్లీ వెళ్ళేందుకు అభ్యంతరం లేదు. కానీ ఢిల్లీ వెళ్లే రైతులు కాకుండా ఎక్కువమంది వెళ్తున్నారని పేర్కొన్నారు. ఆ క్రమంలో అనేక మంది ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. దీంతో శంభు సరిహద్దు వద్ద పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారిపోయింది. హర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది

2లో

## అదరహో అనేలా ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో..



నమస్తే హైదరాబాద్ : ట్యాంక్ బండ్ వద్ద ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవ వేడుకలలో భాగంగా అట్టహాసంగా ఎయిర్ షోను నిర్వహించారు.. ఈ ఎయిర్ షోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు, ప్రజలు తిలకించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్‌లో ఈ ఎయిర్ షో నిర్వహించారు.. 9 సూర్య కిరణ్ విమానాలతో ఎయిర్ షో అద్భుతంగా జరిగింది.. ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి నాయకత్వం వహించారు.. ప్రదర్శనలో 5 అత్యుత్తమ టీమ్‌లో సూర్యకిరణ్ టీమ్ ఒకటి..

2లో

# అదరహో అనేలా ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో..

ఎయిర్ షోను చూసేందుకు ప్రజలు భారీగా ట్యాంక్ బండ్ కు వచ్చారు.రాజ్ భవన్, పంజాగుట్ట నుంచి ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ వైపు వచ్చే వాహనాలను వీవీ విగ్రహం వద్ద షాదన్, నిరంకారి, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ వైపు మళ్లించనున్నారు.ఖైరతాబాద్ ఫ్లైఓవర్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలను ఇందిరా గాంధీ విగ్రహం (నెక్లెస్ రోటరీ) వద్ద పీవీఎన్ఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, ప్రసాద్స్ ఐమ్యాక్స్ లేదా మింట్ కాంపౌండ్ లేన్ వైపు మళ్లించనున్నారు. లిబర్టీ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను పాత తెలుగు తల్లి జంక్షన్ వద్ద ఇక్బాల్ మినార్ వైపు మళ్లించనున్నారు.

ఇక్బాల్ మినార్ నుంచి పాత అంబేద్కర్ జంక్షన్ వైపు వచ్చే వాహనాలను తెలుగు తల్లి ఫ్లైఓవర్ నుంచి కట్ట మైసమ్మ వైపు మళ్లించారు.

నిరంకారి జంక్షన్, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి ఇక్బాల్ మినార్ వైపు వచ్చే వాహనాలను రవీంద్ర భారతి వైపు మళ్లించనున్నారు.

రవీంద్ర భారతి నుంచి ఇక్బాల్ మినార్ వైపు వచ్చే వాహనాలను లక్డీకాపూల్ వైపు మళ్లించారు.

డీబీఆర్ మిల్స్ నుంచి చిల్డ్రన్స్ పార్క్/అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను కవాడిగూడ క్రాస్‌రోడ్‌కు మళ్లించనున్నారు.

## ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన.

రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయారని అన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లను రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖిమ్ పూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.

## పద్మశాలి కళ్యాణ మండపాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 08: శ్రీ మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపమును పేద ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించే మాట్లాడారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణం పద్మశాలీల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. పేద ప్రజలు ఈ కళ్యాణమండపం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళ్యాణ మండపం నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు, మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్,వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తిరుమల రాహుల్, మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎనగందుల గిరి, అశోక్, పెండెం గణేష్, పద్మశాలి సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీహో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం

### ముఖ్య అతిధిగా హాజరైన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని విహారిక కాలనీలో ఆదివారం శ్రీ శ్రీహో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం సుంకర చేతన్ స్వామి, జ్ఞాన్ హర్ష స్వామి ఆధ్వర్యంలో కృష్ణారావు గురుస్వామి బృందం ఘనంగా నిర్వహించారు,ముఖ్య అతిధిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, అశోక్ మరియు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టేందుకే విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది

### మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న

### ప్రజా పాలన కాదు.. దగా పాలన



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 8) ప్రజలను మభ్యపెట్టెందుకే విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని రాష్ట్రం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన అని చెప్తూ దగాపాలన చేస్తున్నారని మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంగా ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ పూర్తిగా నెరవేర్చలేదని, ప్రజలు హామీల విషయంలో నిలదీయకుండా ఉండేందుకే విజయోత్సవాలు జరుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం మీద ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎన్నికలముందు ఇచ్చిన ఆరు గ్యారాంటిలలో మొదట మాహిళలకు 2500 ఆర్థికసహాయం,సబ్సిడీ గ్యాస్, ఆడపిల్లలకు స్కూటీలు,నాలుగువేలు ఆసరాపెన్షన్ పెంచక పోవడం, ఒక కొత్త పెన్షన్ కూడా ఇవ్వకపోవడం, రైతులకిచ్చిన హామీల్లో 2లక్షలు రుణ మాఫీ అసంపూర్తిగా చేయడం, రైతుభరోసా,రైతుబీమా ఇవ్వకపోవడం, ప్రకటనలకే పరిమితమైన ఇందిరమ్మ ఇండ్లు, నిరద్యోగ భృతి,విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వక పోవడం, గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిసన్ వల్ల ఆస్వస్తకు గురై ఆసుపత్రులలో చేరడం,కొంతమంది పిల్లలు చనిపోవడం లాంటి పరిస్థితులను ప్రజలు ప్రశ్నిచకుండా ఉండేందుకు, ప్రజలను మభ్య పెట్టేందుకే విజయోత్సవాలపేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు.సంక్షేమంతో పాటు, అభివృద్ధి కుంటుపడింది.ఈ విధంగా నియోజకవర్గం మొత్తం వెనుక బాటుకు గురిచేస్తూ అంతర్గత కొట్లాటలతో ప్రజలను వంచిస్తూ మరోసారి అన్నివర్గాలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలనే రాజకీయ ఎత్తుగడలతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుందని దుయ్యబట్టారు.తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం, తెలంగాణ గీతాన్ని మార్చడం, ప్రతి పక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చెర్యలు, అక్రమ అరెస్టులు ఇవేనా మీ ఏడాది పాలన విజయాలు అని ఎద్దేవ చేశారు. అందుకే ప్రజల ఈసడింపులను పక్కదారి పట్టించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు.

# జంగా రాఘవ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్న కాళేశ్వరం వంశినాథ్



కాజిపేట్ డిసెంబర్ 8 నమస్తే హైదరాబాద్ కాజీపేట 47 వ డివిజన్ చెందిన కాళేశ్వరం వంశీనాథ్.ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కాజీపేట 47 వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికయినారు. ఈ సంధ్బంగా వంశినాథ్ మాట్లాడుతు. కాంగ్రెస్ ప్రభత్వం వల్ల దేశ రాష్ట్ర ప్రజలకి మరియు పార్టీ లో జండా పట్టిన ప్రతి కార్యకర్తకి గుర్తింపు. లభిస్తుంది అని అన్నారు. గత నెల రోజులుగా సాగిన యూత్ కాంగ్రెస్ నేతల ఎన్నికల్లో గెలుపొందడం చాలా సంతోష%శీ% గా ఉంది అని అన్నారు. వంశీనాథ్ తండ్రి మునినాథ్ కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ హయం నుండి కాంగ్రెస్ నాయకుడి గా ఉన్నారు. కాంగ్రెస్ అంటే తన తండ్రి కి ఉన్న ఇష్టాన్నే వంశి నీ కాంగ్రెస్ పట్ల ఆకర్షించేలా చేశాయి అని ఆయన స్ఫూర్తి తోనే కాంగ్రెస్ యూత్ విభాగం చురుకైన నాయకుడిగా ఉంటూ. డివిజన్ యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా కూడా పనిచేస అని అన్నారు .ఈ ఎన్నికల్లో నా వెనక ఉండి నన్ను ప్రోత్సహించిన నా బాస్ జంగా రాఘవరెడ్డి ,మరియు 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్ కాంగ్రెస్ సిన్సియర్ నాయకులు ఇమ్మడి బాబు డివిజన్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా వారియర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు..

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నూతన కమిటీ ప్రమాణం స్వీకారోత్సవం




మేడిపల్లి, నమస్తే హైదరాబాద్: సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం చెంగిచర్ల నూతన కమిటీని గత ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన దుర్గపు క్రిష్ణ గౌడ్,కమిటీ సభ్యులు ఆదివారం రోజున బాధ్యతలు స్వీకరించారు.గౌడ సంఘం పెద్దలు ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మొదట గా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షుడిగా దుర్గపు క్రిష్ణ గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తన సహచర కమిటీ ఉపాధ్యక్షులు లోడే బాలరాజు గౌడ్ ,జనరల్ సెక్రెటరీ బొడిగే మల్లేష్ గౌడ్,కోశాధికారిగా పుదారి రాజు గౌడ్,మిగతా కమిటీ సభ్యుల అందరితో ప్రమాణస్వీకారం చెప్పియ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి కృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు .

# కాంగ్రెస్ పాలన అంతా వంచనే

“కాంగ్రెస్ ఏడాది పాలన అంతా ప్రజలను వంచించడమే సరిపోయింది. బడికి వెళ్లే చిన్నారుల నుంచి పింఛన్లు అందుకునే అవ్వ, తాతల వరకు.., నిరుద్యోగుల నుంచి ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందరినీ వంచించింది. ఇప్పుడు జరపాల్సింది విజయోత్సవాలు కాదు.. వంచనోత్సవాలు. 4 కోట్ల మంది ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి.. 3 కోట్ల దేవతలను మోసం చేయరా?” అని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఏడాది పాలన–ఎడతెగని వంచన పేరిట బీఆర్ఎస్ రూపొందించిన చార్జ్‌షీట్‌ను ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలులో సీఎం రేవంత్‌రెడ్డి ఫెయిల్ అయ్యారని, హామీలు అమలు చేయాలని అడిగితే మాట మార్చుతూ మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని నిలదీస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. రేవంత్ పాలనలో తిట్లు, ఒట్లు తప్పం చేసిందేం లేదని, ఉద్యమ సమయంలోనూ ఇలాంటి నిర్బంధాలు చూడలేదని పేర్కొ న్నారు. తెలంగాణలో సంక్షేమాన్ని సర్వనాశనం చేసిన ఘనత రేవంత్ ప్రభుత్వానిదని విమర్శించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలి

**కందుకూరి లక్ష్మయ్య**
**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్**



నమస్తే హైదరాబాద్ :
కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకుంటుంటే కళ్ళ మంటతో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం ప్రెస్ కన్వీనర్ కందుకూరు లక్ష్మయ్య ఆదివారం ఒక ప్రకటన లో తెలియజేశారు.
తెలంగాణ తల్లి విగ్రహం పై అనవసర రాద్ధాంతం తగదని, 10 సంవత్సరాలు పరిపాలించి, తెలంగాణ ను దోచుకుని తిన్న బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ పరిపాలనా కేంద్రం సెక్రెటేరియట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేటట్టు తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే, ఓర్వలేక పోతున్నారని విమర్శించారు.
10 సంవత్సరాలలో బి.ఆర్.ఎస్ చేయలేనిది ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.
రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం అని,
ఇక రెండవ సంవత్సరంలో అభివృద్ధి లో వేగం పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు.
అధికారం కోల్పోవడంతో బి.ఆర్.ఎస్ నాయకులు దిక్కు తోచని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని,
లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా రెచ్చగొట్టే విధంగా బి.ఆర్.ఎస్. నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.
నాడు బెడ్ రూం
తలుపులు బద్దలు కొట్టి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి రేవంత్ రెడ్డి ని అరెస్టు
చేయలేదా అని ప్రశ్నించారు.
బిఆర్ఎస్ నాయకులు ద్వంద్వ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.
ఎమ్మెల్యేలు హరీష్ రావు, కెటిఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వారి ఆటలు సాగనీయం అని హెచ్చరించారు.
ప్రతిసారి అనవసరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం మానుకోవాలని చెప్పారు.
మూసీ నది పునరుజ్జీవం పై విమర్శలు మానుకోవాలని, లేక పోతే నల్లగొండ జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.. ఏడాది అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటే తోకముడిచిన బి.ఆర్.ఎస్.నాయకులు, పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రాలేదని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేయలేని పనులను సంవత్సరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని, ఇంకా రెట్టింపు వేగంతో మరికొన్ని అభివృద్ధి పనులు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభిస్తుంది అని అన్నారు. అసలైన తెలంగాణ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తున్న సమయంలో విమర్శలు చేయడం తగదని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహంపై రాద్ధాంతం మానుకోవాలి అని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రతిపక్ష నాయకుడు కె.సి.ఆర్ ను తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కు గౌరవంగా ఆహ్వానించి గౌరవించిందని, ఆ గౌరవం నిలుపుకుని విగ్రహావిష్కరణ కు హాజరు కావాలని సూచించారు. లేక పోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. సంవత్సరం పాలనపై బిఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వేగంగా ముందుకు వెళుతుందని వివరించారు. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నాయకులు ప్రతి చిన్న విషయాన్ని పెద్దగా చేస్తూ అవాకులు, చవాకులు పేలుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి హోదాలో పనిచేసిన హరీష్ రావు సంవత్సర పాలనపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం హాస్యాస్పదం అని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరింత హుందాగా వ్యవహరించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజలకు కట్టుబడి బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వానికి మంచి చెడు సూచనలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, విమర్శించడం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పోలీసు రాజ్యం నడుస్తుంది అంటున్న టిఆర్ఎస్ నాయకులు నాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెడ్ రూమ్ తలుపులు పగలగొట్టి అరెస్టు చేయలేదా అని, అలాంటివారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించేది అని మండిపడ్డారు. ఇకనైనా మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని, ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకొని ప్రధాన ప్రతిపక్షంగా మరింత హుందాగా, బాధ్యతగా మెలగాలని, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే మందుల సామేలు ఆర్థిక సహాయం





నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 8) నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన దర్శనం రాములమ్మ , మరణించగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అనంతరం బుర్ర వెంకన్న ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పానుగంటి నరసింహారెడ్డి,ఎలమ కంటి సోమయ్య, వడ్లకొండ వేణు, బొజ్జ బిక్షం,బండగోర్ల జనార్ధన్, మురళి, రామ్మూర్తి ,నరేష్, ఎర్ర యాదగిరి, వెంకన్న మహేష్, పరశురాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ - విజయవాడ ఆర్టీసీ ప్రయాణీకులకు గుడ్‌న్యూస్..

దూరప్రాంత ప్రయాణీకులకు ఆర్టీసీ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. సులభతర ప్రయాణం కోసం వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోంది ఆర్టీసీ. పర్యావరణహితంగా కొత్తగా పలు రూట్లలో ఎలక్ట్రికల్ బస్సుల ను ప్రవేశ పెట్టింది. తాజాగా ప్రయాణికుల సౌలభం కోసం ఆర్టీసీ పికప్ వ్యాన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. నిర్దేశిత మార్గాల్లో ప్రయాణం చేసే వారి కోసం ఆర్టీసీ వ్యాన్ ద్వారా పికప్ సౌకర్యం మొదలు పెట్టింది.ఆర్టీసీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవడనికి ఆర్టీసీ ప్రయాణం సురక్షితం అని తెలిపేందుకు రకరకాల పథకాలను అందుబాటులోకి తీసుకొస్తుంది తెలంగాణ ఆర్టీసీ. ఆర్టీసీని లాభాల బాటలో నడిపేందుకు సరికొత్త నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేయకుండా నిరోధించడానికి ఆర్టీసీ వినూత్న ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్ నగరంలోని ఈసీఐఎల్-ఎల్బీనగర్ మధ్య ప్రాంతాల నుంచి విజయవాడ, నార్కట్ పల్లి %-% అద్దంకి మార్గాల్లో వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ పికప్ వ్యాన్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. ఈసీఐఎల్-కాప్రా మున్సిపల్ కాంప్లెక్స్, మౌలాలి, హెచ్బీకాలనీ, మల్లాపూర్ బస్టాప్, హెచ్ఎంటీనగర్, నాచారం బస్టాప్, ఉప్పల్ మెట్రో స్టేషన్, నాగోలు %-% సుప్రజ హాస్పిటల్, ఎల్బీనగర్ ఎల్బీటీ మార్కెట్ వద్ద పికప్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.ఆ ప్రాంతాల్లో ఉన్న ప్రయాణికులను పికప్ వ్యాన్ల ద్వారా ఎల్బీనగర్ తరలించి అక్కడి నుంచి జిల్లాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో ఎక్కించనున్నారు. ప్రస్తుతం 12 బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్టీసీ.. డిమాండ్‌కు అనుగుణంగా మరిన్ని పికప్ వ్యాన్లను నడిపేందుకు సిద్ధమవుతోంది. ముందస్తుగా రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణీకులకు ఈ పికప్ వ్యాన్ సదుపాయం వర్తిస్తుంది. ఈ పికప్ వ్యాన్‌లో ఎల్బీనగర్ చేరుకునేలోపే వేర్వేరు డిపోల నుంచి ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ, ఏసీ స్లీపర్, నాన్ ఏసీ, రాజధాని బస్సులు సిద్ధంగా ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ పికప్ వ్యాను లను ఏర్పాటు చేశామని ప్రయాణికులు దూరప్రాంతాల నుండి బస్సు ఎక్కి పాయింట్ కు ఉచితంగా చేరుకోవచ్చని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. ఎవరైనా ప్రయాణీకులు సందేహాలు ఉంటే 040-69440000, 040-23450033 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.




# తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గెలుపొందిన భాకి సజన్



నమస్తే హైదరాబాద్ : ఎమ్మెల్యే మందుల సామేలు గారు ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తిరుమలగిరి మండల అధ్యక్షులుగా గెలుపొందిన కుర్ర శ్రీనివాస్, తుంగతుర్తి మండల అధ్యక్షులుగా గెలుపొందిన పొన్నాల సృజన్ , అసెంబ్లీ కార్యదర్శి పేరాల నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు భానోత్ రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ గూడ నాగరాజు, భూక్య కుమార్, అడ్డ గూడూరు మండలం ఉపాధ్యక్షుడు మేకల పవన్, తిరుమలగిరి మండల ఉపాధ్యక్షుడు కందుకూరు విష్ణు గారిని ఎమ్మెల్యే గారు శాలువ కప్పి సన్మానం చేసి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ల అన్నిటిలో కాంగ్రెస్ పార్టీది విజయం దిశగా పనిచేయాలని ఆదేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకర జనార్ధన్ మండల అధ్యక్షుడు నరేష్ టౌన్ అధ్యక్షుడు వీరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్ కౌన్సిలర్ భాస్కర్ , కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# శ్రీవారి సేవలో శశిధర్ రెడ్డి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు

నమస్తే హైదరాబాద్ ;
మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది. చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ.. తిరుమలలో వెంకటేశ్వర స్వామి కృప కటాక్షాల వల్ల శ్రీవారి సేవకులుగా సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మా కుటుంబం మా ఫౌండేషన్ సేవలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో బద్దం మున్నమ్మ అలివేలు విమల సరిత అనిత లక్ష్మి అర్చన మాధవి లావణ్య సునంద స్వాతి తదితరులు పాల్గొన్నారు



# గుండాల మండల రహదారుల సమస్యలను పది రోజులలో పరిష్కరిస్తాను

**- ప్రజలు మెచ్చేలా ప్రజా పాలన అందిస్తున్నాం**

**- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**









నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏరికోరి ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలు మెచ్చేలా ప్రజా పాలన అందిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల విప్ బీర్ల ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అవుతున్న సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో ప్రజా పాలన సందర్భంగా ప్రగతి నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకమైన మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు నివేదికను అందజేశారు ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించారు అనంతరం ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయై సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం, అంతర్గత మొరుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్ లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు తెలిపారు అనేక గ్రామాలలో వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జలాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరైనది కాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, 20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది.త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 210 కోట్లతో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకోనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు. ఆటోలు పునఃరుద్దరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)అఖండ దీపారాధన మరియు కొబ్బరికాయులు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తాపడం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు.యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు.త్వరలో మీడియా మిత్రుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్ క్యాంప్ ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**ఈసీఐఎల్ మారథాన్ కు వెళ్తుండగా ఘటన...**

**ప్రమాదంపై ఎమ్మెల్యే హరీష్ రావు ఆరా...**

**బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా...**







నమస్తే హైదరాబాద్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని జాలిగామ బైపాస్ రోడ్డులో తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో ఇద్దరు కానిస్టేబుల్ మృతి చెందారు. ఈసీఐఎల్ లో జరిగే మారథాన్ కు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో పోలీస్ కానిస్టేబుల్ లు పరంధాములు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందారు. పరంధాములు రాయపోల్ పోలీస్ స్టేషన్ , వెంకటేష్ దౌల్తాజ్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్నారు. కానిస్టేబుల్ మృతి పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ , ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, గజ్వేల్ ఏసిపి మధు బాధిత కుటుంబాలను ఓదార్చారు.

# ఈవైబర్ ఐకాన్ బైక్ షోరూమ్ ప్రారంభోత్సవం



నమస్తే హైదరాబాద్ : పిర్జాదిగుడ మున్సిపల్ కార్పొరేషన్ లోని బుద్ధ నగర్ రోడ్ నెంబర్ 2 లో స్వప్న ఉప్పల నేత్రత్వంలో ఈవైబర్ ఐకాన్ ప్రైవేట్ లిమిటెడ్ బైక్ షోరూమ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని ఈవైబర్ ఐకాన్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సి.ఎం.డి స్వప్న ఉప్పల మాట్లాడుతూ హైదరాబాదులో ఇది తమ మొదటి షో రూమ్ అని,తమ ఈవి బైక్స్,స్కూటర్స్ కేవలం 3 గంటల ఛార్జింగ్ తో 70 కిలోమీటర్ల నుండి 140 కిలోమీటర్స్ వరకు మైలేజ్ ఇస్తుందని తెలిపారు.తక్కువ విద్యుత్ వినియోగంతో పాటు ధర కూడా పేద,మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా రూ.65,000 ప్రారంభ ధరగా నిర్ణయించారు.ఈవి బైక్స్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడంతో పాటు భవిష్యత్తు ఇంధన అవసరతలను కూడా తీరుస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవైబర్ ఐకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ యాదగిరి,కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, వంగేటీ ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండల సమస్యలపై ఎమ్మెల్యే ఐలయ్య కి జర్నలిస్టుల వినతి



నమస్తే హైదరాబాద్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం మీడియా మిత్రులను సలహాలు, సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరగా మోటకొండూరు మండలంలోని ప్రధాన సమస్యలైన ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు ఏర్పాటు,మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కలశాల,కాటపల్లి వద్ద బ్రిడ్జి వద్ద రోడ్డు , ముత్తిరెడ్డిగూడెంలో బస్ స్టాప్,ఆలేరు నుండి నల్లగొండ బస్సు పునరుద్ధరణ, నాంచారిపేట లో నిలిచిపోయిన పీ హెచ్ సి సబ్ సెంటర్ భవనం ప్రారంభం,మండల కేంద్రానికి అన్ని గ్రామాల నుండి పూర్తి స్థాయిలో రవాణ సౌకర్యం, చందేపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాట,చందేపల్లి నుండి అమ్మనబోల్ వరకు బీటీ రోడ్డు మంజూరు, చందేపల్లి నుండి చేరుబాయి మీదుగా సింగారం వరకు బిటీ రోడ్డు,గోదావరి జలాలతో మండలంలోని అన్ని గ్రామాల చెరువులను నింపుట, జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సమస్యకు తుది పరిష్కారం,స్థలాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలని మోటకొండూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య కి వినతిపత్రం అందజేశారు.సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేస్తనని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు ఉస్మాన్ (ప్రజా ప్రజాపక్షం), చామల మల్లా రెడ్డి (వార్త), సుధగాని నవీన్ గౌడ్ (వుదయం),గుర్రాల నాగరాజు (క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ), బొజ్జ రమేష్ (ఈనాడు) గట్టుకోప్పుల శ్రీనివాస్ (నిజం) లు పాల్గొన్నారు

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..